**TELANGANA UNIVERSITY**
**S.S.R. DEGREE COLLEGE, NIZAMABAD (C.C:5029)**
**V SEMESTER INTERNAL ASSESSMENT II EXAMINATIONS**
**TELUGU QUESTION BANK**

I. Multiple choice questions.

1. రుబాయి ఏ కవిత్వ శాఖకు చెందినది? (ఎ)
ఎ) గేయం బి) పాట సి) వచనం డి) పద్యం

2. ఎన్ని పాదాలున్న కవితను రుబాయి అంటారు ? (డి)
ఎ) మూడు బి) ఐదు సి) ఒకటి డి) నాలుగు

3. తెలుగులో రుబాయిలను, గజళ్ళను ఎవరు ప్రారంభించారు ? (సి)
ఎ) కాళోజి బి) శ్రీశ్రీ సి) దాశరధి డి) రవ్వా శ్రీహరి

4. గజల్ ఏ శతాబ్ధంలో తెలుగు భాషలోనికి ప్రవేశించింది? (బి)
ఎ) 11 బి) 20 సి) 18 డి) 13

5. గజల్‌లోని రెండు పదాలను ఏమని అంటారు. (సి)
ఎ) మత్లా బి) మక్తా సి) షేర్ డి) తఖల్లుస్

6. వ్యాసాన్ని ఆంగ్లంలో ఏమని అంటారు. (డి)
ఎ) బి) సి) డి)

7. వ్యాస పరిణామంలో ఎన్ని దశలు ఉంటాయి? (ఎ)
ఎ) మూడు బి) రెండు సి) నాలుగు డి) ఒకటి

8. 'కవి సమయాలు' అనే సిద్ధాంత వ్యాసం ఎవరు రచించారు. (సి)
ఎ) సినారె బి) శ్రీశ్రీ సి) ఇరివెంటి కృష్ణమూర్తి డి) దాశరది

9. వ్యాసంలో ఏది ప్రధానమయింది. (ఎ)
ఎ) వస్తువు బి) కవిత సి) కథ డి) సాహిత్యం

10. రుబాయి ఏ ఛందస్సులో ఉంటుంది? (ఎ)
ఎ) మాత్రా బి) జాతి సి) వృతం డి) ఉపజాతి

11. ఒగ్గు కథ ఏ ప్రాంతంలో జానపద కళ? (బి)
ఎ) ఆంధ్ర బి) తెలంగాణ సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

12. జానపదుల ప్రదర్శన కళలు ఏ శాఖలోకి వస్తాయి. (సి)
ఎ) గేయశాఖ బి) వచనశాఖ సి) దృశ్యశాఖ డి) కవిత్వశాఖ

13. జనపదం అంటే ? (సి)
ఎ) నగరం బి) ప్రాంతం సి) గ్రామం డి) కొండ ప్రాంతం

14. జానపద విజ్ఞానాన్ని ఇప్పుడు ఏమని ఇంగ్లీషులో అంటారు. (బి)
ఎ) బి) సి) డి)

15. పొడుపు కథకి గల మరోపేరు? (డి)
ఎ) శాస్త్రం బి) విప్పుకత సి) ఇచ్చుకత డి) అన్నీ

16. యక్షగానానికి మూలరూపంగా చెప్పబడేది? (ఎ)
ఎ) కొరవంజి బి) హరికథ సి) పురాణం డి) అన్ని

17. వ్యాస పరిణామం ప్రారంభ దశ ఏ సంవత్సరం? (బి)
ఎ) 1910-1960 బి) 1862-1910 సి) 1960 డి) 1822-1900

18. వ్యాసం ఏ సాహిత్య ప్రక్రియకు చెందింది? (ఎ)
ఎ) ఆధునిక బి)ప్రాచీన సి) పురాణ డి) జానపద

19. జానపద గేయకథల్లో ఏ రసం ప్రధానం? (బి)
ఎ) అద్భుతం బి) వీర సి) హాస్యం డి) దు:ఖం

20. ఏ కథలు విజ్ఞానాన్ని, వినోదాన్ని అందిస్తూ బుర్రకు పదును పెడతాయి? (ఎ)
ఎ) పొడుపు కథలు బి) సామెతలు సి) కథలు డి) ఇతిహాసాలు

## II. Fill in the blanks.

1. 'రుబ్' అంటే సారం, రసం అని అర్థాలు.
2. పారసీ భాషలో దౌపదీ ప్రక్రియకు ఆద్యుడు మహమ్మద్ రూడ్కీ.
3. రుబాయిలోని మూడు పాదాల్లో అంత్యానుప్రాసను రదీఫ్ అంటారు.
4. రదీఫ్ ముందున్న పదంలోని అక్షరాన్ని కాఫియా అంటారు.
5. 1975 నేనంటాను శీర్షికతో దాశరది రుబాయిలు రాశాడు.
6. 4 పాదాల్లో రదీఫ్, కాఫియాలుంటే రుబాయి తరానాలు అంటారు.
7. ప్రియురాలిని వర్ణించే తష్బీబ్‌ను గజల్ అంటారు.
8. గజల్‌లోని మొదటి షేర్‌ను మత్లా అంటారు.
9. వ్యాసం అంటే ప్రయత్నం, పరిశీలనం అని అర్థం.
10. సామినేని ముద్దునరసింహం నాయుడు ప్రచురించిన హితసూచి తెలుగులో తొలివ్యాస సంకలనం.
11. జియ్యర్ సూరి ఎస్సే అని , వీరేశలింగం ఉపన్యాసాలు అని వ్యాసాలను వ్యవహరించారు.
12. ముకురాల రామారెడ్డి 'మఖ్దూమ్-శ్రీశ్రీ' అనే వ్యాసంలో సాహిత్యం ఒక కళ, తత్వం, శాస్త్రం మూడింటిని నిరూపించాడు.
13. వ్యాసరచనలోని ఆలోచనానుభూతి ఇతర ప్రక్రియలకు ఉండదు.
14. సురవరం ప్రతాపరెడ్డి మామిడిపండు అనే వ్యాసం రచించారు.
15. సామలసదాశివ వ్యాసాలు తెలంగాణనుడికారంతో సాగాయి.
16. ముందుమాటకో మున్నుడి, పీఠిక అని పేర్లు ఉన్నాయి.
17. రచయితకి, పాఠకునికి మద్య వంతెన వంటిది పుస్తక సమీక్ష
18. 'జనానామ్ పదమ్ జానపదమ్' అని జానపద శబ్దానికి నిర్వచనం.
19. ఒక క్రమాన్ని అనుసరించి నియమబద్ధంగా నిర్ణయించుకున్న పద్ధతిలో పఠించడానికి అధ్యయనం అంటారు.
20. ఎర్రటి పండు మీద ఈగైనా వాలదు నిప్పు

## III. Short Answers.

1. జానపద సాహిత్యాన్ని ఎన్ని భాగాలుగా విభజించారు?

జ: మూడు భాగాలుగా విభజించారు అవి : 1) గేయశాఖ 2) దృశ్యశాఖ 3) వచనశాఖ

2. ఒగ్గు కథను ఎవరు ప్రదర్శిస్తారు ?

జ: గొల్ల కురుమలు ఒగ్గు కథను ప్రదర్శిస్తారు.

3. పుస్తక సమీక్ష ఎన్ని పద్దతులు ? అవి ఏమిటి ?

జ: ఇవి ఐదు పద్దతులు 1) పరిచయత్మకం 2) వివరణాత్మకం 3) విశ్లేషణాత్మకం 4) చారిత్రాత్మకం 5) తులనాత్మకం

4. తోలుబొమ్మలాట అనగా ఏమిటి ?

జ: తోలుతో చేసిన బొమ్మలకు దారాలు కట్టి, ఆటకు తగినట్టు ఆడుతూ, పాడుతూ చేయించేదే తోలుబొమ్మలాట అంటారు.

5. వ్యాసంలో ఎన్ని భాగాలు ఉంటాయి? అవి ఏవి?

జ: మూడు. అవి 1) ప్రారంభం 2) విషయ వివరణ 3) ముగింపు

6. తెలుగులో పొడుపు కథల పేర్లు?

జ: తెలుగులో పొడుపు కథకు, శాస్త్రం, తట్టు, ఇచ్చుకథ, విప్పుకథ, మారుకథ, విచ్చుకథ అనే పేర్లు ఉన్నాయి.

7. "దానం చేయని చేయికాయలు కాయని చెట్టు" అనే సామెతకు అర్థం?

జ: మనిషికి జాలి, దయ ఉండాలని, సాటి మనిషికి అవసరమైనప్పుడు సాయం చేయాలని ఈ సామెతకు అర్థం.

8. సాహిత్య ప్రయోజనం అంటే ఏమిటి ?

జ: సామాజికంగా సాహిత్యం నిర్వహించే పాత్ర అని భావం.

9. మాత్రా ఛందస్సులో ముఖ్యమైనవి ఏవి ?

జ: 1) త్రిశ్రగతి 2) చతురశ్రగతి 3) ఖండగతి 4) మిశ్రగతి

10. మిశ్రగతి గేయముకు మరోపేరు ఏమిటి ?

జ: మిశ్రగతి గేయముకు 'ముత్యాలసరం' అని పిలుస్తారు.